RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే

దిన పత్రిక

ఎడిటర్ : సిహెచ్. శివకుమార్ సంపుటి : 04 సంచిక : 174

సోమవారం, జూన్ 08, 2026 , పేజీలు - 4 వెల : 2/-

నీ మొదటి విజయం ఏంటో తెలుసా?
నిన్ను నీవు ప్రేమించుకోవడం...
నిన్ను నీవు గౌరవించుకోవడం...
నిన్ను నువ్వు నమ్మడం...
ఇవన్నీ నువ్వు చేస్తే
జీవితంలో విజయం సాధించినట్లే!

యూపీఏ ప్రభుత్వ హయాంలో ఎల్‌పీజీ ధరల పెంపుపై

## రచ్చ చేసిన బీజేపీ నేతలు



న్యూ ఢిల్లీ :వంట గ్యాస్ (ఎల్‌పీజీ) ధరలు భారీగా పెం చిన నేపథ్యంలో మోదీ సర్కార్‌పై కాంగ్రెస్ పార్టీ ఆది వారం తీవ్రస్థాయిలో విరుచుకుప డింది. యూ పీఏ హయాంలో ద్రవ్యోల్బణంపై నానా హంగ ామా చేసిన బీజేపీ నేతలు, ఇప్పుడు ఎల్‌పీజీ ధరలు పెరుగుతుంటే, సిలిండర్లు పట్టుకొని రోడ్లపైకి వచ్చి ఎందుకు నిరసనలు తెల పడం లేదని ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నిలదీశారు.''వంటగ్యాస్ సిలిండర్ ధరలు విపరీ తంగా పెరగడం సామాన్యులను అతలాకుతలం చేసేలా ఉంది. మోదీ ప్రభుత్వం గత 4నెలల్లో గృహవినియోగ ఎల్‌పీజీ సిలిండర్ ధరను రూ.89 పెంచింది. ఇక్కడ మాకు 3 ప్రశ్నలు ఉన్నాయి. పశ్చిమా సియా సంక్షోభానికి ప్రతిస్పందనగా 41 దేశాల నుంచి ఇంధన వనరులు దిగుమతి చేసుకుంటున్నా మని మోదీ పార్లమెంట్‌లో గొప్పలు చెప్పారు. ఇప్పుడు దానికేమైంది గ్రామీణ ప్రాంతాల్లో నేటికీ ఎల్?పీజీ కొరత ఎందుకు ఉంది ఉజ్వల పథకం కింద 2025 -26 కాలంలో 5.56 కోట్ల కుటుం బాలకు ఒక్క రీఫిల్ కూడా లభించలేదు. (వాస్తవానికి ఒక్కసారి చేశారు). వీరిలో 3.30 కోట్ల కుటుం బాలు ఒక్క సిలిండర్ కూడా రీఫిల్ చేసుకోలేకపోయారు. ఈ పరిస్థితి పశ్చిమాసి యా సంక్షోభానికి ముందే ఉంది. ఇది మోదీ సర్కార్ లాభార్జన ఫలితం కాదా యూపీఏ హ యాంలో మోదీ, బీజేపీ నేతలు ద్రవ్యోల్బణంపై నానా హంగామా చేసేవారు. కానీ గత 12 ఏళ్ల లో మోదీ ప్రభుత్వం ఎల్‌పీజీ ధరలను రూ. 530 పెంచిన మాట వాస్తవం కాదా గ్యాస్ సిలిండర్లుతో రోడ్లపైకి వచ్చి ఎందుకు నిరసనలు తెలపడం లేదు.

మూసీ ప్రక్షాళనను ఎందుకు

# అడ్డుకుంటారో చూస్తాం

◆ఉప్పల్ భగాయత్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన

◆ పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన రేవంత్ రెడ్డి

◆ మూసీ ప్రక్షాళనను ఎందుకు అడ్డుకుంటారో చూస్తామని వెల్లడి

హైదరాబాద్ :పరిపాలన సౌలభ్యం కోసమే జీహెచ్?ఎంసీని మూడుగా విభజించామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాజకీయ లబ్ధి కోసం విభజించామని కొందరు దుష్ప్ర చారం చేస్తున్నారని మండిపడ్డారు. ఓఆర్ఆర్ లోపలే దాదాపు 1.34 కోట్ల మంది ఉన్నారన్న సీఎం, అంతమంది జనాభాకు సదుపాయాలు కల్పించడమంటే ఆషామాషీ కాదన్నారు. ఉప్పల్? భగాయత్?తో పర్యటించిన సీఎం రేవంత్?రెడ్డి ఎంఎంసీతో పాటు పలు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. ప్రజల సౌలభ్యం కోసమే ఉప్పల్‌లో మున్సిపల్ కార్యాలయం ఏర్పాటు చేస్తున్నామన్నారు.మూసీ ప్రక్షాళన రెండో విడత కార్యచరణ వెంటనే చేపట్టాలి : ఎంపీగా చేయలేని పనులన్నీ ఇప్పుడు సీఎంగా ఉండి చేసేందుకు సిద్ధమని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఎన్నికలప్పుడు మాత్రమే రాజకీయాలు చేయాలన్నారు. ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్‌కు బండారు రాజిరెడ్డి పేరు పెట్టామ న్నారు. బండారు రాజిరెడ్డి విగ్ర హం కూడా ఏర్పాటు చేద్దామని చెప్పారు. గుజరాత్‌లో సబర్మతి రివంఫ్రంట్ అభివృద్ధి చేసుకున్నా రు, ఢిల్లీలో యమునా రివర్‌ఫ్రంట్ అభివృద్ధి చేసుకున్నారు. యూపీలో గంగానది ప్రక్షాళన చేశామని యోగి ఆదిత్యనాద్ చెప్పుకున్నారన్నారని గుర్తుచేశారు. మా మోదీ నదులను ప్రక్షాళన చేశారని బీజేపీ నేతలు గొప్పగా చెప్పుకొంటున్నారని, మూసీ ప్రక్షాళనను మాత్రం వ్యతిరేకిస్తున్నారని ఆక్షేపించారు. మరోవైపు క్యూర్ వన్ యాప్‌ను ప్రారంభించారు. కాగా, ఈ కార్యక్రమానికి మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహ, ప్రభుత్వ సలహాదారు వి.హనుమంత రావు, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్ హాజరయ్యారు. అలాగే భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్, ఎమ్మెల్యేలు బండారి లక్ష్మారెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి, శ్రీ గణేశ్ పాల్గొన్నారు. ఉప్పల్, నల్గొండ ప్రజలు మూసీ మురికితో ఇబ్బంది పడుతున్నారని రేవంత్ రెడ్డి తెలిపారు. మూసీ ప్రక్షాళన రెండో విడత కార్యాచరణ వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు.



చంద్రబాబు కళ్లలో ఆనందం కోసం

## రేవంత్ ఆరాటం



హైదరాబాద్ :నదీ జలాల విషయంలో తెలంగాణకు అన్యా యం జరిగితే ఊరుకునేది లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కళ్లల్లో ఆనందం చూడడం కోసమే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. తెలంగాణ నదీ జలాలపై హక్కు లను తాకట్టు పెడుతున్నారని మండిపడ్డారు. గోదావరి - కావేరీ నదుల అనుసంధానం పేరుతో తెలంగాణ జలాలను ఏపీకి తరలించు కుపోయే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. తెలంగాణ భూభాగాన్ని టచ్ చేయకుండా నదుల అనుసంధానం చేస్తున్నారని.. ఇలా జరిగితే తెలంగాణకు ఒక్క చుక్క నీరు రాదని పేర్కొన్నారు.ఏపీ, తెలంగాణ మధ్య ఇన్ని సమావేశాలు జరిగితే వాటి మినిట్స్ ఎందుకు బయటపెట్టట్లేదని హరీష్ రావు ప్రశ్నించారు. ఈ రహస్య మీటింగ్‌లకు తెలంగాణ తరఫున చంద్రబాబు నమ్మినబంటు, గతంలో తెలంగాణ ప్రాజెక్టులకు వ్యతిరేకంగా పనిచేసిన ఆదిత్యనాథ్ దాస్ వెళ్తున్నారని.. అసలేం జరుగుతుందో తెలంగాణ ఇంజనీర్లకే తెలియడం లేదని ఆరోపించారు. దీని వెనుక స్పష్టమైన కుట్ర ఉందని హరీష్ రావు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబుకు తొత్తుగా మారి రేవంత్ రెడ్డి తెలంగాణ నదీ జలాల హక్కులను ఏపీకి తాకట్టు పెడుతున్నారని మండిపడ్డారు. తాము అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక తిట్లపురాణం అందుకున్నారని దుయ్యబట్టారు. తమను ఎన్ని తిట్టినా భరిస్తామని.. గోదావరి-కావేరి నదుల అనుసంధానం పేరుతో ఏపీ ప్రభుత్వం నీటని తరలించేందుకు మరోసారి ప్రయత్నిస్తోందని పేర్కొన్నారు.

విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై

## పోరుకు సిద్ధమైన బీజేపీ



హైదరాబాద్: దేశంలో ప్రధాని నరేంద్ర మోదీ పాలనకు 12 ఏళ్లు పూర్తి అయ్యాయి. ఈ సందర్భంగా జూన్ నెలంతా వివిధ అంశాలపై చర్చా కార్యక్రమాలకు బీజేపీ సిద్ధమైంది. ఈ మేరకు (ఆదివారం) తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు అధ్యక్షతన రాష్ట్ర కార్యాలయంలో పలు అంశాలపై చర్చలు కొనసాగుతున్నాయి. తొలుత గోదావరి, కృష్ణా నదీ జలాలు, ప్రాజెక్టులు, నీటి పారుదల రంగంపై నేతలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయా అంశాలపై టీవీ డిబేట్స్, ఇతర వేదికలపై మాట్లాడేలా నేతలకు రాంచందర్ రావు దిశానిర్దేశం చేశారు. ఈ ప్రత్యేక అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాంచందర్ రావు హాజరుకాగా.. రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ శ్యామ్ ప్రసాద్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధులు, మీడియా ప్యానలిస్టులు పాల్గొన్నారు. ఈ భేటీ అనంతరం రాంచందర్ రావు అధ్యక్షతన బీజేపీ పదాధికారుల సమావేశం ప్రారంభమైంది. ఈ భేటీకి రాష్ట్ర బీజేపీ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ అభయ్ పాటిల్, సంస్థాగత ఇన్‌ఛార్జ్ చంద్రశేఖర్ తివారి, పదాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకి అండగా నిలిచేందుకు మరో పోరుబాటకు బీజేపీ రాష్ట్ర నాయకత్వం సిద్ధమైంది. ఈ సమావేశంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేసేలా కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే యాక్షన్ ప్లాన్ గురించి చర్చించారు. ఇటీవల 'రైతు గోస-బీజేపీ భరోసా' పోరుబాటతో ప్రభుత్వం దిగొచ్చిందని, దీంతో తెలంగాణ ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని రాంచందర్ రావు అన్నారు. అలాగే విద్యార్థుల సమస్యలపైనా గట్టిగా పోరాడాలని పిలుపునిచ్చారు. నేతలంతా ఐక్యంగా ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన సూచించారు.

మంత్రి దామోదర బావమరిది సింగూర్ ప్రాజెక్టులో 200 ఎకరాలు

## భూ కబ్జా చేశారు



సంగారెడ్డి, జూన్7 : జహీరాబాద్‌లో బుల్లెట్ ట్రైన్ కోసం భూ సేకరణ ప్రారంభించారని.. కానీ డీపీఆర్‌లో బుల్లెట్ ట్రైన్ ఎందుకు లేదని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. ఈ విషయంపై మెదక్ ఎంపీ రఘునందన్ రావు, బీఆర్ఎస్ నాయకులు ఎందుకు మాట్లాడట్లేదని నిలదీశారు. (ఆదివారం) సంగారెడ్డిలో కవిత పర్యటించారు. జెండా పండగ కార్యక్రమంలో పాల్గొన్నారు. పోతిరెడ్డిపల్లి చౌరస్తా నుంచి తెలంగాణ తల్లి విగ్రహం వరకు ర్యాలీ తీశారు. తెలంగాణ తల్లి విగ్రహం వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడారు. హరీశ్‌రావు ఆనాడు ఇరిగేషన్ మంత్రిగా ఉండి సింగూరు ప్రాజెక్టు కుంగుతున్న ఒక్క రూపాయి కూడా ఎందుకు ఇవ్వలేదని కవిత ప్రశ్నించారు. నీళ్ల కోసం ఆనాడు ఆంధ్రా వాళ్లని తిట్టామని... మరి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత ఎందుకు రిపేర్ చేయలేదని నిలదీశారు. సింగూర్ ప్రాజెక్టు 2016-18లో మొత్తం ఎండిపోయిందని.. అయినా రిపేర్ ఎందుకు చేయలేదు..? అని ప్రశ్నించారు. మంత్రి దామోదర రాజనర్సింహ బావమరిది సింగూర్ ప్రాజెక్టులో 200 ఎకరాలను భూ కబ్జా చేస్తే బీఆర్ఎస్, బీజేపీ నేతలు ఎందుకు ప్రశ్నించట్లేదని నిలదీశారు. రాబోయే ఎన్నికల్లో టీఆర్ఎస్ తెలంగాణలో అధికారంలోకి వస్తుందని కవిత ధీమా వ్యక్తం చేశారు. ప్రజలకు ఉచిత విద్యుత్, వైద్యం ఇవ్వకపోతే తనను ప్రశ్నించాలని అన్నారు. సంగారెడ్డిలో రాజకీయం భలేగా ఉంటుందని చెప్పుకొచ్చారు. జగ్గారెడ్డి, రఘునందన్ రావు, దామోదర రాజనర్సింహ, హరీశ్‌రావు లాంటి నాయకులు వివిధ పార్టీల్లో ఉంటారని.. కానీ అందరూ కలిసి మ్యాచ్ ఫిక్సింగ్ రాజకీయాలు చేస్తున్నారని కవిత విమర్శించారు.

కార్పొరేట్ స్కూళ్లు, కాలేజీల్లో

# డ్రగ్స్ పెరుగుతున్నాయి

హైదరాబాద్, జూన్7 : కార్పొరేట్ స్కూల్స్‌లో, ఇంజినీరింగ్ కాలేజీల్లో డ్రగ్స్ కార్యాకలాపాలు పెరుగుతున్నాయని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అలర్ట్‌గా ఉండి యువతను కాపాడుకోవాలని సూచించారు. గ్రామాల్లో, పట్టణాల్లో డ్రగ్స్ కల్చర్ భారీగా పెరిగిందని పేర్కొన్నారు. తాను బస్తీలో పర్యటించడానికి వెళ్తే మహిళలు డ్రగ్స్ గురించి తనకు ఫిర్యాదు చేస్తున్నారని తెలిపారు ..(ఆదివారం) హైదరాబాద్ వేదికగా కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. యువత మత్తుకు బానిసలు, నిర్వీర్యం అవుతున్నారని అన్నారు. నీవురుగప్పిన నిప్పుల, చాప కింద నీరులా డ్రగ్స్ పెరిగిపోతున్నాయని.. దీనిని అరికట్టాల్సిన అవసరం ఉందని చెప్పుకొచ్చారు. యువశక్తి నిర్వీర్యమైతే దేశానికి ప్రమాదకారమని అన్నారు. డ్రగ్స్ ద్వారా యువత తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. యోగా చేయడం ద్వారా డ్రగ్స్ నుంచి బయట పడేయొచ్చని చెప్పారు.సమాజాన్ని చైతన్యం చేయాలి. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు బాధ్యతగా ఉండాలని.. సమాజాన్ని చైతన్యం చేయాలని కిషన్‌రెడ్డి సూచించారు. 20వ తేదీన ఎల్బీస్టేడియంలో యోగా డే కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పుకొచ్చారు. 21వ తేదీన ఆయా పాఠశాలల వద్ద విద్యార్థులతో కలసి యోగా చేయాలని పిలుపునిచ్చారు. 24వ తేదీన అవర్స్ యోగా డే కౌంట్‌డౌన్‌గా ఈ



కార్యక్రమం ఉంటుందని తెలిపారు. నరేంద్రమోదీ ప్రధాని అయిన తర్వాత ఐక్యరాజ్యసమితిలో యోగా గురించి ప్రతిపాదన చేశారని ప్రస్తావించారు. 170 దేశాలు ఏకగ్రీవంగా ఈ తీర్మానం చేశాయని వెల్లడించారు. 225 దేశాలు యోగాడేను అధికారికంగా నిర్వహిస్తున్నాని తెలిపారు. యోగా ద్వారా ఆరోగ్యం..ఆయా కార్పొరేట్ కంపెనీలు యోగా కిషన్‌రెడ్డి వివరించారు. రోగం వచ్చిన తర్వాత లక్షలు ఖర్చు చేస్తామని.. తెలంగాణ ప్రభుత్వం కూడా యోగా డే కార్యక్రమాలు నిర్వహించాలని కిషన్‌రెడ్డి సూచించారు.

ఎస్ఐఆర్‌పై ఈసీ

## కీలక ఆదేశాలు





న్యూ ఢిల్లీ :ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) సమయంలో విదేశీయులుగా అనుమానం ఉన్న వారి కేసులను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని ఎన్నికల సంఘం (ఈసీ) తన రాష్ట్ర ఎన్నికల యంత్రా ంగాన్ని ఆదేశించింది. అలాగే ఏ ఓటరు నుంచైనా ఓటరు నమోదు ఫారమ్‌లు తిరిగి రాకపోతే, బూత్ స్థాయి అధికారులు (బీఎ ల్‌ఓ) పొరుగున ఉన్న వారిని విచారణ చే యాలని సూచించింది. ఈ విధంగా సదరు ఓటరు అక్కడ ఉన్నారా వేరే ప్రాంతానికి వెళ్లా రా మరణించారా లేదా ఒకే పేరు రెండు సార్లు నమోదు అయ్యిందా మొదలైన ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.

తెలంగాణలో జూన్ 15 నుంచి పాఠశాలల

## పునః ప్రారంభం

హైదరాబాద్, జూన్ 07: తెలంగాణలో అన్ని పాఠశాలలనూ జూన్ 15వ తేదీ సోమవారం నుండి పునః ప్రారంభించనున్నారు. ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం జూన్ 13నే పాఠశాలలు తెరవాల్సి ఉన్నప్పటికీ.. ఆ రోజు రెండో శనివారం కావడంతో పాటు మరుసటి రోజు జూన్ 14న ఆదివారం వచ్చింది. వరుసగా రెండు రోజులు సెలవులు కావడంతో విద్యార్థులు, ఉపాధ్యాయుల సౌకర్యార్థం ప్రభుత్వం పాఠశాలల ప్రారంభ తేదీలో స్వల్ప మార్పులు చేసింది. ఇదిలా ఉంటే.. జూన్ 13వ తేదీ రెండో శనివారం నాడు ఇవ్వాల్సిన సెలవుకు బదులుగా ఆ తర్వాత వచ్చే జులై 11వ తేదీన పాఠశాలలను నిర్వహించనున్నారు. సాధారణంగా జులై నెలలో వచ్చే రెండో శనివారం (జులై 11) నాడు విద్యాసంస్థలకు సెలవు ఉండాల్సి ఉండగా, జూన్ 13 సెలవును ఇక్కడ సర్దుబాటు చేస్తూ ఆ రోజున యథావిధిగా తరగతులను నిర్వహించాలని విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మార్పుల ప్రకారం జూన్ 15 నుంచి నూతన విద్యాసంవత్సరం పూర్తిస్థాయిలో ప్రారంభం కానుంది.



# పటాన్‌చెరులో టీఆర్ఎస్ జెండా పండగ: తుమ్మల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ.. మీడియాతో కల్వకుంట్ల కవిత ముఖాముఖి!





పటాన్‌చెరు, జూన్ 07:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి



సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలో తెలంగాణ రక్షణ సేన నిర్వహించిన 'జెండా పండగ' కార్యక్రమం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. నియోజకవర్గ ఇంచార్జ్ తుమ్మల చంద్రశేఖర్ రెడ్డి సారథ్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ వ్యవస్థాపకురాలుకల్వకుంట్ల కవిత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

**కార్యక్రమ వివరాలు:**

జెండా ఆవిష్కరణ: పటాన్‌చెరులో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి కల్వకుంట్ల కవిత పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం, అక్కడ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహిళలు కవితకు బతుకమ్మలతో ఘన స్వాగతం పలికారు. మీడియాతో కవిత: జెండా ఆవిష్కరణ అనంతరం కల్వకుంట్ల కవిత మీడియాతో మాట్లాడుతూ పటాన్‌చెరు రాజకీయాలు, కాలుష్య సమస్యలు మరియు స్థానిక ప్రజా సమస్యలపై ఘాటుగా స్పందించారు.

**మీడియాతో కవిత వెల్లడించిన కీలక అంశాలు:**

రాజకీయ విమర్శలు: బీఆర్ఎస్, బీజేపీలు రెండూ ఒకటేనని కవిత విమర్శించారు. మున్సిపల్ ఎన్నికలలో బీజేపీ ఎంపీ రఘునందన్ రావు బీఆర్ఎస్ ఓట్లతో గెలిచి, ఇప్పుడు విమర్శలు చేయడం సిగ్గుచేటని పేర్కొన్నారు. పటాన్‌చెరు ఎమ్మెల్యే ఏ పార్టీలో ఉన్నారో కూడా ప్రజలకు అర్థం కాని పరిస్థితి ఉందని ఎద్దేవా చేశారు. ప్రజా సమస్యలపై పోరాటం: పటాన్‌చెరును దశాబ్దాలుగా వేధిస్తున్న కాలుష్య సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు తమ పార్టీ ఉద్యమిస్తుందని చెప్పారు. ప్రభుత్వ భూములు, పాఠశాలల స్థలాలు మరియు ప్రజా ఆస్తుల పరిరక్షణే తమ లక్ష్యమని కవిత స్పష్టం చేశారు. స్థానిక అభివృద్ధి: పటాన్‌చెరు అభివృద్ధి కంటే స్వప్రయోజనాలకే ప్రాధాన్యత పెరిగిందని ఆరోపించారు. స్థానిక యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు, వారిని పారిశ్రామికవేత్తలుగా ప్రోత్సహించేందుకు తమ పార్టీ ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తుందని హామీ ఇచ్చారు.

**తుమ్మల చంద్రశేఖర్ రెడ్డి కృషితో..**

ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గ ఇంచార్జ్ తుమ్మల చంద్రశేఖర్ రెడ్డి సమన్వయపరిచారు. జెండా ఆవిష్కరణతో పాటు, స్థానిక సమస్యలపై కవితతో చర్చించేలా ఆయన ఈ పర్యటనను పక్కాగా నిర్వహించారు. అక్రమాలు, అవినీతిపై రాజీలేని పోరాటం చేస్తామని, ప్రజల హక్కుల కోసం తెలంగాణ రక్షణ సేన నిరంతరం పోరాడుతుందని కవిత స్పష్టం చేయడంతో, తుమ్మల చంద్రశేఖర్ రెడ్డి నాయకత్వంలో పార్టీ పటాన్‌చెరులో తన గళాన్ని బలంగా వినిపించడంపై స్థానికంగా చర్చ జరుగుతోంది.

# చేగుంట మక్కరాజ్ పేట్ పదవ తరగతి 2010-11 పూర్వ విద్యార్థుల సమ్మేళనం



చేగుంట జూన్ 7 మెదక్ టుడే న్యూస్

చేగుంట మండలంలోని మక్కరాజ్ పేట్ హై స్కూల్ 2010-2011 పదవ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. ఈ సమ్మేళనానికి పూర్వ ఉపాధ్యాయులు ఫ్రాన్సిస్ శౌరి, చల్లా లక్ష్మణ్, జనార్దన్ రెడ్డి, శ్రీధర్ పాల్గొని, పూర్వ విద్యార్థులతో అప్పటి మధుర జ్ఞాపకాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ ఉన్నప్పుడే,వారు ఉన్నత స్థాయిలో ఉంటారని, జాతీయ భావాన్ని దేశభక్తిని కలిగి ఉండి,అభావాలను భవిష్యత్ తరాల కూడా అందించాలని, మత్తు పదార్థాలను దూరంగా ఉండాలి అని వారన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామచంద్రస్వామి తిరుకళ్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి





రామచంద్రాపురం, జూన్ 07, (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని కాకతీయ నగర్ కాలనీలో వెలసిన శ్రీ సీతారామచంద్రస్వామి వారి తిరుకళ్యాణ మహోత్సవం ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. కళ్యాణ మహోత్సవం అనంతరం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, "స్వామి వారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నాను. ప్రజలకు మేలు చేసే ఇటువంటి భక్తి కార్యక్రమాలు మన ప్రాంతంలో జరగడం సంతోషకరం" అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు పరమేష్ యాదవ్, ఐలేష్, రాజు, ఆలయ కమిటీ సభ్యులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఐలాపూర్ రాజగోపాల్ నగర్ అసోసియేషన్ నూతన కార్యాలయం ప్రారంభం - మీడియా సమావేశంలో అసోసియేషన్ కీలక వ్యాఖ్యలు

అమీన్ పూర్, జూన్ 07: (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి

ఐలాపూర్ రాజగోపాల్ నగర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈరోజు నూతన కార్యాలయం ప్రారంభోత్సవం అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అసోసియేషన్ ప్రతినిధులు పలు కీలక అంశాలను వెల్లడించారు. కార్యాలయ ప్రారంభోత్సవం: గతంలో కాజీపల్లిలో ఉన్న కార్యాలయానికి అనుబంధంగా, అసోసియేషన్ సభ్యుల సౌకర్యార్థం ఈరోజు విరంగుడలో నూతన బ్రాంచ్ కార్యాలయాన్ని ప్రారంభించినట్లు ప్రతినిధులు తెలిపారు. రిజిస్టర్డ్ ప్లాట్ల రక్షణే లక్ష్యం: ఐలాపూర్ రాజగోపాల్ నగర్‌లో సుమారు 3,000 మందికి పైగా రిజిస్టర్డ్ ప్లాట్ యజమానులు ఉన్నారు. తమ 495 ఎకరాల భూమికి సంబంధించిన రిజిస్టర్డ్ సేల్ డీడ్లను రక్షించుకోవడానికి, అక్రమ నిర్మాణాలను అడ్డుకోవడానికి మరియు ఎప్పటికప్పుడు ప్రభుత్వ అధికారులను సంప్రదించడాని



కి ఈ నూతన కార్యాలయం ఎంతో కీలకం. న్యాయపోరాటం: అసోసియేషన్‌కు చెందిన సుమారు 82 నుండి 87 మధ్య కాలంలో రిజిస్టర్డ్ అయిన ప్లాట్లపై గత 40 ఏళ్లుగా న్యాయపోరాటం జరుగుతోందని, ప్రస్తుతం ఈ విషయం కోర్టు పరిధిలో ఉందని వారు స్పష్టం చేశారు. జస్టిస్ రోహిణి గారు ఇచ్చిన తీర్పులో కూడా ఇది అసైన్డ్ భూమి కాదని, పట్టా భూమి అని స్పష్టంగా పేర్కొన్నారని వారు గుర్తు చేశారు. అక్రమ ఆరోపణల ఖండన: కొంతమంది వ్యక్తులు ఈ అసైన్డ్ భూమి వ్యవహారంలో అసోసియేషన్ సభ్యులను తప్పుదోవ పట్టిస్తున్నారని, అనధికారిక డాక్యుమెంట్లను చూపిస్తూ సభ్యులను భయాందోళనకు గురిచేస్తున్నారని వారు మండిపడ్డారు. అసోసియేషన్ పారదర్శకంగా రిజిస్టర్డ్ డాక్యుమెంట్ల ఆధారంగానే పోరాటం చేస్తోందని, ఎవరికీ అన్యాయం చేసే ఉద్దేశం తమకు లేదని పేర్కొన్నారు. మీడియా సమావేశం ముగింపులో, అసోసి యేషన్ సభ్యులందరికీ రిజిస్టర్డ్ సేల్ డీడ్లు మరియు ఇతర డాక్యు మెంట్ల కాపీలను అందజేస్తామని, తమ భూమిని కాపాడు కోవడానికి అందరూ ఏకతాటిపై నిలవాలని ప్రతినిధులు పిలుపునిచ్చారు.

# ఇస్నాపూర్ పెద్దమ్మ గుడి వద్ద షెడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన నీలం

**- సొంత నిధులతో ముందుకు వచ్చిన మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు..**

**- పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు..**



పటాన్‌చెరు,జూన్ 07: (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఇస్నాపూర్ లోని పెద్దమ్మ దేవాలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం నూతనంగా నిర్మించ తలపెట్టిన షెడ్డు నిర్మాణ పనులకు మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ శంకుస్థాపన చేశారు. ఆలయానికి వచ్చే భక్తులు ఎండకు, వానకు పడుతున్న



ఇబ్బందులను గమనించిన స్థానికులు, ఆలయ కమిటీ సభ్యులు ఈ విషయాన్ని నీలం మధు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై తక్షణమే స్పందించిన ఆయన, ప్రభుత్వ నిధుల మంజూరు ప్రక్రియ కోసం వేచి చూడకుండా, భక్తుల కష్టాలను తీర్చడమే ధ్యేయంగా తన సొంత నిధులతోనే ఈ షెడ్డు నిర్మాణాన్ని చేపట్టేందుకు ఉదారంగా ముందుకు వచ్చారు. ఆదివారం ఆలయ ప్రాంగణంలో కౌన్సెలర్ మల్లేశ్వరి కుమారుడు మణికంఠ నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న నీలం మధు, అమ్మవారికి ప్రత్యేక అర్చనలు చేశారు. అనంతరం షెడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ చేసి శంకుస్థాపన చేసి నిర్మాణ వ్యయాన్ని నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇస్నాపూర్ పెద్దమ్మ తల్లి దేవాలయానికి ప్రతి వారం నియోజకవర్గ నలుమూలల నుండి వేలాది మంది భక్తులు వస్తుం టారని, ముఖ్యంగా పండుగలు, జాతరల సమయంలో సరైన నీడ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తన దృష్టికి వచ్చిందన్నారు. ఆధ్యాత్మిక భావన సమాజంలో శాంతిని పెంపొందిస్తుందని, అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు కనీస వసతులు కల్పించాలనే సంకల్పంతో ఈ నిర్మాణాన్ని తలపెట్టినట్లు వివరించారు. ఈ పనులను త్వరితగతిన పూర్తి చేసి, భక్తులకు అందుబాటులోకి తీసుకువస్తామని, ప్రజాసేవలోనూ, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లోనూ తాను ఎల్లప్పుడూ ముందుంటానని హామీ ఇచ్చారు. భక్తుల ఇబ్బందులను గుర్తించి, రాజకీయాలకు అతీతంగా సొంత ఖర్చులతో నీడను కల్పించేందుకు ముందుకు రావడంపై ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు నీలం మధును శాలువాతో ఘనంగా సన్మానించి అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్లేశ్వరి మణికంఠ, కౌన్సిలర్స్ మన్నె రాఘవేంద్ర, వెంకటేష్ నాయక్, సంగన్నగారి గోపాల్, సందీప్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు రాఘవేంద్ర, శంకర్, సంజీవ, ఆంజనేయులు, కృష్ణ, రాజు, మున్సిపాలిటీ కాంగ్రెస్ ముఖ్య నాయకులు, యువకులు, భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# శ్రీ సీతారామచంద్ర స్వామి తిరుకళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఆదర్శ్ రెడ్డి





రామచంద్రాపురం, జూన్ 07, (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని కాకతీయ నగర్‌లో నిర్వహించిన భద్రాచల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి తిరుకళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వి. ఆదర్శ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆదర్శ్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామి వారి ఆశీస్సులు పొందారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, "సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం చూడటం ఎంతో భాగ్యం. స్వామి వారి కృపతో పటాన్‌చెరు నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, మన ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నాను. సనాతన ధర్మం, మన సంస్కృతిని కాపాడుకోవడంలో ఇటువంటి వేడుకలు ఎంతో దోహదపడతాయి" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య కురుమ, మాజీ వార్డు మెంబర్ రాజేష్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కుమార్ గౌడ్, పరమేష్ యాదవ్, చిన్న, భాస్కర్, శ్రీకాంత్ రెడ్డి తదితర నాయకులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం: అమీన్‌పూర్ కెసీఆర్ నగర్ కాలనీవాసుల సమస్యలపై కాట రాజు-సునీత దంపతుల భరోసా





అమీన్‌పూర్, జూన్ 07 :(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం, అమీన్‌పూర్ డివిజన్ పరిధిలోని కేసీఆర్ నగర్ డబుల్ బెడ్ రూమ్ కాలనీ వాసుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని కాట రాజు మరియు సునీత దంపతులు హామీ ఇచ్చారు. ఈరోజు కేఎస్ఆర్జి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కాలనీ వాసులతో సమావేశమైన వారు, స్థానికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజా సమస్యలను గుర్తించి, వాటిని పరిష్కరించడమే నిజమైన నాయకత్వమని పేర్కొన్నారు. కాలనీ వాసుల సమస్యల శాశ్వత పరిష్కారం కోసం తాము నిరంతరం అందుబాటులో ఉంటామని, అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరిత గతిన సమస్యలను పరిష్కరించేలా కృషి చేస్తామని స్పష్టం చేశారు.

# అమెరికాలో మేడ్చల్ జిల్లా యువకుడి హత్య



**మేడ్చల్-మల్కాజిగిరి :** అవకాశాలు పుష్కలంగా ఉన్నచోట నైపుణ్యాలు కనబరిచి, జీవితాన్ని గొప్పగా తీర్చిదిద్దుకోవాలని తెలుగు రాష్ట్రాల నుంచి ఎందరో విద్యార్థులు అమెరికా, యూకే మొదలైన విదేశాలకు వెళ్తుంటారు. అక్కడ విద్య కొనసాగిస్తూనే, అదనపు ఆదాయం కోసం పార్ట్ టైమ్ జాబ్‌లు చేస్తూ చదువును కొనసాగిస్తుంటారు. అలా అమెరి కాలో జాబ్ చేస్తున్న ఓ తెలంగాణ యువకుడు గుర్తు తెలియని దుండగులు జరిపిన కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయాడు. అసలు ఏం జరిగింద ంటే : తెలంగాణకు చెందిన యువకుడు అమెరి కాలో దారుణ హత్యకు గురయ్యాడు. పిజ్జా డెలివరీ కోసం వెళ్లినప్పుడు దుండగులు కాల్పులు జరపడంతో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా గుండ్లపోచంపల్లికి చెందిన కుంచ శ్రీనివాస్, నీలిమ దంపతుల కుమారుడు కుంచ అన్షుల్ 2023లో అమెరికా వెళ్లారు. కేడబ్ల్యూసీ కంపెనీలో జాబ్ చేస్తున్నారు. నార్త్ ఫిలడెల్ఫియాలో ఉంటున్నారు. అదనపు ఆదాయం కోసం వీకెండ్?లో పిజ్జా డెలివరీ బాయ్‌గా పని చేసేవారు. డెలివరీ చేయడానికి అర్ధరాత్రి వెళ్లిన అన్షుల్ : ఎడ్గ్లీ స్ట్రీట్‌లోని రేమండ్ రోజెస్ హోమ్స్ ప్రాంగణంలో నిర్మానుష్యంగా ఉండే ఇంటికి శుక్రవారం రాత్రి మూడు పిజ్జాల డెలివరీ ఆర్డర్ వచ్చింది. అన్షుల్ డెలివరీ చేయడం కోసం రాత్రి 12.30 గంటల సమయంలో ఆ ఇంటికి వెళ్లారు. అన్షుల్ డెలివరీ చేయడం కోసం తన వాహనం దిగి, ఆర్డర్ వచ్చిన ఇంటి పరిసరాల్లోకి వెళ్లారు. కొద్ది సమయంలోనే మాస్కులు ధరించిన గుర్తు తెలియని వ్యక్తులు హఠాత్తుగా వచ్చి మూడు రౌండ్లు కాల్పులు జరిపారు. దీంతో అన్షుల్ తల వెనక భాగంలో బుల్లెట్ తగిలి గాయాలు కావడంతో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే కుప్పకూలారు. మూడు బుల్లెట్ షెల్స్ స్వాధీనం చేసుకున్న పోలీసులు : అక్కడి నుంచి వెళ్తున్న కొందరు అన్షుల్‌ను చూసి పోలీసులకు సమాచారం అందించారు. అన్షుల్ హత్యకు ఘటనా స్థలంలో మూడు బుల్లెట్ షెల్స్ స్వాధీనం చేసుకున్నామని పోలీసులు తెలిపారు. తమ సోదరుడు అన్షుల్ మృతదేహం అమెరికా నుంచి భారత్‌కు తీసుకువచ్చేలా ప్రభుత్వం చొరవ చూపించాలని అతడి సోదరి మీడియా ముందు విలపించారు. ప్రయోజకుడు అవుతాడనుకున్న కుమారుడు దుండగుల చేతుల్లో చనిపోవడంతో కుటుంబమంతా దుఃఖ సంద్రంలో మునిగిపోయింది.

# స్పీడ్ అప్ గా ధాన్యం కొనుగోలు

- జిల్లావ్యాప్తంగా 260 ధాన్యం కొనుగోలు కేంద్రాలు మూసివేత
- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



**మెదక్,జూన్,7,(మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి)** మెదక్ జిల్లాలో ధాన్యం కొనుగోలు స్పీడ్ అప్ గా జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా 81,266 మంది రైతుల నుంచి 3,75,471,120 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి 62,363 మంది రైతులకు 664,67 కోట్ల రూపాయలు చెల్లింపులు పూర్తి చేశామని, జిల్లావ్యాప్తంగా 260 ధాన్యం కొనుగోలు కేంద్రాలు మూసివేసినట్లు తెలిపారు. ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని, రైతులు అధైర్య పడోద్దని ప్రభుత్వం అండగా ఉంటుందని ఆదివారము ఒక ప్రకటనలో తెలిపారు

# జూలై 7 న మాదిగ పుణ్యక్షేత్రం శంకుస్థాపనకు కరపత్రం ఆవిష్కరణ

- (రావూరి రాజు మాదిగ రాష్ట్ర యువసేన అధ్యక్షులు)



**గుంటూరు జిల్లా,జూన్,7, మెదక్ టుడే న్యూస్:** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మాన్యశ్రీ ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ నాయకత్వంలో శనివారం7-6-2026 న గుంటూరు లోని(ఎం ఆర్ పి ఎస్)రాష్ట్ర కార్యాలయం లో యువ సేన రాష్ట్ర అధ్యక్షులు శ్రీ రావూరి రాజు మాదిగ ఆధ్వర్యంలో జూలై 7 న ఈదుముడి లో జరిగే మాదిగల పుణ్యక్షేత్రం శంకుస్థాపన కార్యక్రమం జయప్రదం చేసే దానిలో భాగంగా కరపత్రం ను ఆవిష్కరించడం జరిగింది. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ ఏటుకూరి విజయ్ కుమార్ మాదిగ మాట్లాడుతూ,రాష్ట్ర అధ్యక్షులు గౌ.శ్రీ పానుగంటి షాలెం రాజు మాదిగ జిల్లాల పర్యటనను రాష్ట్ర, జిల్లా నాయకులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా ఇంచార్జి శ్రీ కొమరాల శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ ఈ నెల 15 వ తేదీన ఉమ్మడి గుంటూరు జిల్లా సమావేశం దుగ్గిరాల మండలం చిలువూరు గ్రామంలో ఉ. 10 గం. లకు జరుగుతుందని రాష్ట్ర అధ్యక్షులు గౌ.శ్రీ పానుగంటి షాలెం రాజు మాదిగ ముఖ్య అధితిగా విచ్చేయుచున్నారని జిల్లా లో ఉండబడిన నాయకులు, కార్యకర్తలు సమయాన్ని పాటించి సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ వలేటి భూషణం మాదిగ, రూరల్ మండల గౌ. అధ్యక్షులు శ్రీ సిద్దెల ఇశ్రాయేలు మాదిగ, ప్రత్తిపాటి సామ్సన్ మాదిగ, జొన్నలగడ్డ మూర్తి మాదిగ, మురికిపూడి మరియదాసు మాదిగ, ఎనిబెర లాజర్ మాదిగ లు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌కు ప్రతిపక్ష హోదా కూడా రాదు



**హైదరాబాద్, జూన్07:** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ ధనిక రాష్ట్రంగా తెలంగాణ ఇచ్చారని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు. అలాంటి రాష్ట్రాన్ని బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఏ విధంగా దోచుకుని.. అప్పులు పాలు చేశారో తెలంగాణ ప్రజలందరికి తెలుసునని ఆయన విమర్శించారు. పందికొక్కుల్లా దోచుకుని రాష్ట్రాన్ని అప్పులు పాలు చేశారంటూ బీఆర్ఎస్ నాయకులపై ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నిప్పులు చెరిగారు. ఆదివారం సీఎల్పీ మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినప్పటి ఆర్థిక పరిస్థితి.. మీరు గద్దె దిగిపోయే నాటికి ఉన్న పరిస్థితిపై విదేశాల్లో ప్రసంగించాలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు కాంగ్రెస్ ఎమ్మెల్యే స్పష్టం చేశారు. 25 ఏళ్ల పాలన కాదు.. వచ్చే రెండున్నరేళ్లు మీ పార్టీని కాపాడుకోవాలంటూ కేటీఆర్‌కు సూచించారు. తెలంగాణలో మీ పార్టీ అవసరం లేదని ఇప్పటికే పలుమార్లు ప్రజలు సంకేతాలు ఇచ్చారని పేర్కొన్నారు. ప్రతిపక్షంగా ఫెయిల్ కావడంతో పార్లమెంట్ ఎన్నికల్లో కూడా ప్రజలు తుక్కు తుక్కుగా ఓడించారన్నారు. అయినా బుద్ధి రావడం లేదంటూ బీఆర్ఎస్ నేతలపై ఆయన మండిపడ్డారు. పంచాయతీ ఎన్నికల్లో పత్తా లేకుండా పోయారు.. మున్సిపల్ ఎన్నికల్లో మీ మోహం మీద ప్రజలు ఛీ కొట్టారని బీఆర్ఎస్ నేతలను ఉద్దేశించి కాంగ్రెస్ ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు. కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో రేవంత్ రెడ్డి నాయకత్వం కావా లని ప్రజలు స్పష్టంగా తీర్పు ఇచ్చారన్నారు. నగదు, మద్యంతో ఏమైనా చేస్తామన్న అహంకారంతో దేశాలు తిరిగి తప్పుడు ప్రచారం చేస్తున్నార ంటూ బీఆర్ఎస్ అగ్రనేత కేటీఆర్ తీరును ఈ సందర్భంగా ఆయన ఎండగట్టారు. మీరెన్ని దేశాలు తిరిగినా.. తెలంగాణ ప్రజల గుండెల్లో మాత్రం సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారన్నారు. దేశంలో ఏ రాష్ట్రం ఇవ్వని సంక్షేమ పథకాలను తమ ప్రభుత్వం ఇస్తోందన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ 80కి పైగా స్థానాలు గెలుచుకుని రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అవుతారని ఆయన జోస్యం చెప్పారు. దమ్ముంటే.. మీకు చేతనైతే దీనిని ఆపాలంటూ కేటీఆర్‌కు చొప్పదంటి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సవాల్ విసిరారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ప్రతిపక్ష హోదా కూడా రాదని మేడిపల్లి సత్యం స్పష్టం చేశారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీతోపాటు తెలంగాణ ప్రజలను తక్కువ అంచనా వేశారంటూ బీఆర్ఎస్ నేతల వైఖరిని ఈ సందర్భంగా ఆయన వివరించారు. తెలంగాణ ప్రజలను వానపాముల్లా చూశారని.. కానీ అవే వానపాములు బుసలు కొట్టి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కూల్చేశాయన్నారు. తెలంగాణ ప్రజలు చైతన్యవంతులని ఈ సందర్భంగా అభివర్ణించారు. వారు ఆకలినైనా భరిస్తారు కానీ.. ఆత్మగౌరవాన్ని మాత్రం వదులుకోరని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలు.. బీఆర్ఎస్ పార్టీని ఎప్పటికీ క్షమించరన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి అభ్యర్థుల కూడా దొరకరని వ్యంగ్యంగా అన్నారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు డిపాజిట్లు కూడా రావన్నారు. అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్ కేటీఆర్ అని అభివర్ణించారు. రాష్ట్రంలో చెబుతున్నవి సరిపోలేదని మలేషియా వెళ్లి అబద్దాలు చెపుతున్నారంటూ కేటీఆర్‌పై కాంగ్రెస్ ఎమ్మెల్యే నిప్పులు చెరిగారు. పదేళ్ల పాలనలో ఒక్క ఇల్లు కానీ.. కనీసం ఒక్క రేషన్ కార్డు కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం ఇవ్వలేదన్నారు. అలాంటి మీరు.. ఏ ముఖం పెట్టుకుని మాట్లాడుతున్నా రంటూ బీఆర్ఎస్ అగ్రనేత కేటీఆర్‌పై మండిపడ్డారు. మళ్లీ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయితే రాష్ట్రం బాగుపడుతుందని ప్రజలు భావిస్తున్నారని చెప్పారు. 80కి పైగా సీట్లతో మరో సారి కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని.. రేవంత్ రెడ్డి మళ్లీ సీఎం అవుతారన్నారు.

# మాజీ స్పీకర్ నివాసంలో భారీ చోరీ రూ. కోటిన్నర సొత్తు అపహరణ



**హైదరాబాద్:** మహానగరంలో నిత్యం రద్దీగా ఉంటూ, అత్యంత పటిష్టమైన నిఘా నీడన ఉండే వీఐపీల నివాసాలే లక్ష్యంగా నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. వీఐపీల భద్రతను సవాల్ చేస్తూ తాజాగా సనత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జెడ్ కాలనీలో శనివారం ఒక భారీ చోరీ ఉదంతం వెలుగుచూసింది. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత, శాసనసభ మాజీ స్పీకర్ సురేశ్ రెడ్డి నివాసంలో అపరిచిత వ్యక్తులు చొరబడి భారీ మొత్తంలో నగదు, విలువైన వస్తువులను అపహరించుకుపోయారు. అత్యంత భద్రత ఉండే కాలనీలో ఈ స్థాయి దోపిడీ జరగడం స్థానికంగా తీవ్ర సంచలనం సృష్టించింది. సనత్ నగర్ పోలీసుల కథనం ప్రకారం.. గుర్తుతెలియని దుండగులు మాజీ స్పీకర్ సురేశ్ రెడ్డి ఇంట్లో ఎవరూ లేని సమయాన్ని ముందే పసిగట్టి పక్కా స్కెచ్‌తో లోపలికి ప్రవేశించారు. సుమారు రూ. కోటిన్నర విలువైన నగదు, ఇతర విలువైన సొత్తును దోచుకుని గుట్టుచూడకుండా పరారయ్యారు. కుటుంబ సభ్యులు దొంగతనం జరిగిన విషయాన్ని గమనించిన వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్‌తో ఘటనా స్థలానికి హుటాహుటిన చేరుకుని వేలిముద్రలు, ఇతర కీలక ఆధారాలను సేకరించారు. జెడ్ కాలనీతో పాటు పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ కెమెరాల ఫుటేజీలను నిశితంగా పరిశీలిస్తున్నారు. నిందితులను త్వరితగతిన పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించి గాలింపు చర్యలను ముమ్మరం చేశారు.

మాజీ ఐపీఎస్ భార్య హత్య కేసులో కస్టడీకి నిందితులుఇదిలా ఉండగా.. నగరంలో తీవ్ర సంచలనం సృష్టించిన మాజీ ఐపీఎస్ అధికారి వినయ్ రంజన్ రే భార్య తనూజ రంజన్ దారుణ హత్య, దోపిడీ కేసులో జూబ్లీహిల్స్ పోలీసులు దర్యాప్తును మరింత వేగవంతం చేశారు. మే 8వ తేదీ తెల్లవారుజామున జూబ్లీహిల్స్‌లోని నివాసంలోనే నేపాల్‌కు చెందిన పనిమనిషి కల్పన తన అంతరాష్ట్ర ముఠాతో కలిసి తనూజ రంజన్ చేతులు కట్టేసి, నోట్లో బట్టలు కుక్కి ఊపిరాడకుండా చేసి దారుణంగా హత్య చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో ఇప్పటికే అరెస్టయిన ప్రధాన నిందితుడు సునీల్ ఆభరణాలను ముంబైలో కొనుగోలు చేసిన రిసీవర్ దిలీప్‌ను 10 రోజుల పాటు జూబ్లీహిల్స్ పోలీసులు తమ కస్టడీలోకి తీసుకున్నారు. ప్రస్తుతం వీరిద్దరిని పోలీస్ స్టేషన్‌లో ఉంచి దోపిడీకి గురైన మిగిలిన సొత్తును రికవరీ చేసేందుకు, ఈ కుట్రలో ఇతరుల ప్రమేయంపై అధికారులు ముమ్మరంగా విచారిస్తున్నారు.

# బీజేపీ పోరుబాటతో దిగొచ్చిన రేవంత్ ప్రభుత్వం



**హైదరాబాద్, జూన్ 07:**
రాష్ట్రంలో నిర్వహించిన రైతు గోస - బీజేపీ భరోసా పోరుబాటతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం దిగొచ్చిందని తెలంగాణ శాసనసభలో బీజేపీ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి వెల్లడించారు. ఈ యాత్ర ద్వారా ప్రభుత్వం మెడలు వంచామన్నారు. ఆదివారం నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఏలేటి మహేశ్వర్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజా పోరాటాలు చేస్తామన్నారు. రైతు డిక్లరేషన్, మద్దతు ధర అమలు జరిగే వరకు బీజేపీ పోరు కొనసాగు తోందని ఆయన కుండబద్దలు కొట్టారు. సర్ ప్రక్రియ మీద చర్చించామని చెప్పారు. దాదాపు రూ.12 వేల కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలోని విద్యార్థుల కోసం బీజేపీ భరోసా యాత్ర చేస్తానని ఆయన ప్రకటించారు. విద్యార్థులతో నేరుగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ముఖాముఖిగా మాట్లాడేందుకు ఒక కార్యా చరణ సిద్ధం చేస్తానని వివరించారు. జిల్లాల వారీగా విద్యార్థులను నేతలందరం కలిసి వారి సూచనలు, సమస్యలు అడిగి తెలుసుకుని పోరాటంపై యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తామన్నారు.

# పాత పథకానికే మళ్లీ రంగులు అద్ది కాంగ్రెస్ డబ్బా



**కోహెడ:** ఇంటెగ్రేటెడ్ ఫ్రూట్ మార్కెట్ శంకుస్థాపన వేదికగా నిన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీపై చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అజ్ఞానంతో, తమ ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి చేసిన రాజకీయ విమర్శలే తప్ప మరోటి కాదు. ముఖ్యమంత్రి తీరు "ఉల్టా చోర్ కొత్వాల్ కో డాంటే" అన్న చందంగా ఉందని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.? కోహెడలో అంతర్జాతీయ స్థాయి ఫ్రూట్ మార్కెట్ నిర్మించాలని ప్రతిపాదించి, దాదాపు 300 ఎకరాల భూమిని సేకరించి, దానికి పక్కా రోడ్‌మ్యాప్ సిద్ధం చేసింది కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వమే. నాడు గడ్డిఅన్నారం మార్కెట్ స్థలంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి (౧×మీా) నిర్మించి, రైతులకు ఇబ్బంది లేకుండా కోహెడకు తరలిస్తుంటే అడ్డుపడి, రాజకీయం చేసింది ఇదే కాంగ్రెస్ నాయకులు కాదా..?బీఆర్ఎస్ వేసిన బలమైన పునాదులపై, మేము కేటాయించిన భూముల్లో నిలబడి ఈ రోజు రేవంత్ రెడ్డి కేవలం కొబ్బరికాయ కొట్టి, రిబ్బన్లు కట్ చేస్తూ క్రెడిట్ అంతా తమదే అన్నట్లు మాట్లాడుకోవడం హాస్యాస్పదమని అన్నారు. పాత పథకానికే మళ్లీ రంగులు అద్ది, తామేదో కొత్తగా చేస్తున్నట్లు కాంగ్రెస్ డబ్బా కొట్టుకుంటోందని ఆరోపించారు.?గతంలో కోహెడలో ఇంటెగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం కేటాయించిన భూమిలో కాకుండా, మరో చోటికి తరలించాల్సిన అవసరం ఏమొచ్చింది..? ఆ భూమిని ఎవరికి అప్పగించాలని అనుకుంటున్నారు..? ?అని ప్రశ్నించారు. ప్రస్తుతం మీరు మార్కెట్ నిర్మించాలని అనుకుంటున్న భూమిని సాగు చేసుకుంటున్న మీరు 'అభివృద్ధి' ముసుగులో పేద, మధ్యతరగతి రైతుల నోళ్లు కొట్టి, కార్పొరేట్ శక్తుల కోసం, రియల్ ఎస్టేట్ మాఫియా కోసం వేల ఎకరాల సారవంతమైన భూములను బలవంతంగా లాక్కుంటున్నారని ఫైర్ అయ్యారు.

# టీసీఏ కోసం ప్రాణ త్యాగానికైనా సిద్ధం: అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి



హైదరాబాద్: తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఇందిరా పార్క్ వద్ద క్రీడాకారులు పెద్దఎత్తున ధర్నాకు దిగారు. టీసీఏ ఏర్పాటు అయితేనే గ్రామీణ క్రీడాకారులకు న్యాయం జరుగుతుందని నిరసనకారులు అంటున్నారు. టీసీఏని ఏర్పాటు చేయకపోతే ప్రాణత్యాగాలకైనా సిద్ధమని హెచ్చరిస్తున్నారు. తెలంగాణ బీజేపీ నేతలు తలచుకుంటే టీసీఏ వస్తుందని, అందుకు నేతలంతా కృషి చేయాలన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ గురువారెడ్డి, తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ మాజీ ఛైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్(ఎజూా), పలువురు క్రికెటర్లపై ఆరోపణలు గుప్పించారు. తెలంగాణ కానివాళ్లు పెత్తనం చేస్తారా? ఈ సందర్భంగా ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ గురువారెడ్డి ప్రత్యేకంగా మాట్లాడారు. టీసీఏకు బీసీసీఐ గుర్తింపునివ్వాలని గురువారెడ్డి డిమాండ్ చేశారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌తో గ్రామీణ క్రీడాకారులకు అన్యాయం జరుగుతోందని మండిపడ్డారు. గత ఐదేళ్లలో బీసీసీఐ నుంచి వచ్చిన రూ.600 కోట్లను హెచ్‌సీఏ పెద్దలు తినేశారంటూ సంచలన ఆరోపణలు చేశారు. కోర్టు తీర్పులను కూడా హెచ్‌సీఏ ధిక్కరిస్తోందని.. తెలంగాణ, తెలుగు తెలియని వారు హెచ్‌సీఏను ఏలుతున్నారంటూ గురువారెడ్డి ఆగ్రహించారు. హెచ్‌సీఏ నిర్వహిస్తున్న టీజీ-20 లీగ్‌కు బీసీసీఐ గుర్తింపు లేదని.. అలాంటి లీగ్ మ్యాచ్‌లు ఆడుతున్న మహ్మద్ సిరాజ్, తిలక్ వర్మ ఇబ్బందుల్లో పడతారన్నారు. మహ్మద్ సిరాజ్ నాన్ లోకల్, తిలక్ వర్మ ఆంధ్ర ప్లేయర్ అని ఆయన పేర్కొన్నారు. ఆంధ్రాకు చెందిన అంబటి రాయుడు, చాముండేశ్వరినాథ్, బస్వరాజులు హెచ్‌సీఏలో పెత్తనం చేస్తున్నారని మండిపడ్డారు. టీసీఏకు గుర్తింపు కోసం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఎంపీ డీకే అరుణ కృషి చేస్తున్నారని గురువారెడ్డి చెప్పుకొచ్చారుజైషా ఇంటి ముందు నిరసన చేస్తాం..తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ కోసం పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య చేసుకోవడానికైనా సిద్ధమని తెలంగాణ క్రీడా ప్రాధికార తెలంగాణ, తెలుగు తెలియని వారు హెచ్‌సీఏను ఏలుతున్నారంటూ గురువారెడ్డి ఆగ్రహించారు. హెచ్‌సీఏ నిర్వహిస్తున్న టీజీ-20 లీగ్‌కు బీసీసీఐ గుర్తింపు లేదని.. అలాంటి లీగ్ మ్యాచ్‌లు ఆడుతున్న మహ్మద్ సిరాజ్, తిలక్ వర్మ ఇబ్బందుల్లో పడతారన్నారు. మహ్మద్ సిరాజ్ నాన్ లోకల్, తిలక్ వర్మ ఆంధ్ర ప్లేయర్ అని ఆయన పేర్కొన్నారు. ఆంధ్రాకు చెందిన అంబటి రాయుడు, చాముండేశ్వరినాథ్, బస్వరాజులు హెచ్‌సీఏలో పెత్తనం చేస్తున్నారని సంస్థ మాజీ ఛైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. టీసీఏ ఏర్పాటు చేయకుంటే ఢిల్లీలో అమిత్ షా, జైషా ఇంటి ముందు మౌనదీక్షకు దిగుతామని హెచ్చరించారు. కిషన్ రెడ్డి, డీకే అరుణ తలుచుకుంటే తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ వస్తుందన్నారు. రాదు అనుకున్న తెలంగాణ వచ్చిందని.. తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఎందుకు రాదంటూ ఆయన ప్రశ్నించారు. శివలాల్ యాదవ్, ఎమ్మెల్సీగా ఓడిపోయిన జీవన్ రెడ్డి వంటి వారు హెచ్‌సీఏను భ్రష్టు పట్టిస్తున్నారని మండిపడ్డారు. హెచ్‌సీఏ తీరుతో గ్రామీణ క్రీడాకారులకు అన్యాయం జరుగుతోందన్నారు. టీసీఏ ఏర్పాటు అయితేనే గ్రామీణ ఆటగాళ్లకు న్యాయం జరుగుతుందని అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.

# విజ్ఞాన్ వర్సిటీలో ఏఐ ల్యాబ్ గూగుల్ ఆధ్వర్యంలో విద్యార్థుల నైపుణ్యానికి పదును

**అమరావతి,:** సాంకేతికత మొత్తం ఏఐ చుట్టూ తిరుగుతున్న తరుణంలో విద్యాసంస్థలు, యూనివర్సిటీలు తమ ప్రణాళికను ఆ మేరకు మార్చుకుంటు న్నాయి. అందుకు అవసరమైన సౌకర్యాలను సమకూర్చుకుంటున్నాయి. బహుళజాతి సం స్థలు ఇందుకు తోడ్పాటు అందిస్తున్నాయి. గుం టూరు జిల్లా వడ్లమూడిలోని విజ్ఞాన్ విశ్వవి ద్యాలయంలో గూగుల్ సంస్థ ఆధ్వర్యంలో ఏఐ ల్యాబ్ ఏర్పాటైంది. యువ ఇంజినీర్లకు ఆధునిక సాంకేతికపై శిక్షణ ఇచ్చేలా దీన్ని రూపొందించినట్లు నిర్వాహకులు చెబుతున్నారు. విజ్ఞాన్ వర్సిటీలో ఏఐ ల్యాబ్: రాష్ట్రంలో మొట్టమొదటి ఏఐ ల్యాబ్‌ను గూగుల్ సంస్థ ఏర్పాటు చేసింది. గుంటూరు జిల్లా వడ్లమూడిలోని విజ్ఞాన్ యూనివర్సిటీ జెమిని ఎంటర్‌ప్రైజ్ ఫర్ ఎడ్యుకేషన్ సహకారంతో ఈ ల్యాబ్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఏఐ, మెషీన్ లెర్నింగ్, డేటా సైన్స్, జనరేటివ్ ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్ వంటి




అత్యాధునిక సాంకేతికతల్లో విద్యార్థులు ప్రత్యక్ష అనుభవాన్ని పొందేలా ఈ ల్యాబ్‌లో సౌకర్యాలు ఏర్పాటు చేశారు. అత్యాధునిక ఏఐ టూల్స్, గూగుల్ క్లౌడ్ ఆధారిత సాంకేతిక పరిజ్ఞానాలు, పరిశ్రమల్లో వినియోగిస్తున్న ఆధునిక విధానాలపై విద్యార్థులు ప్రయోగాత్మకంగా అవగాహన పొందేలా దీనిని తీర్చిదిద్దారు. విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనలు, పరిశోధనా సామర్థ్యాలు, సాంకేతిక నైపుణ్యాల అభివృద్ధితో పాటు పరిశ్రమల అవసరాలకు తగ్గట్లు తీర్చిదిద్దటమే ఈ కేంద్రం ప్రధాన లక్ష్యం. ఏఐ ల్యాబ్ ద్వారా ఇంజినీరింగ్ విద్యార్థులకు శిక్షణ, ప్రాజెక్టులు, పరిశోధన అవకాశా లు లభించను న్నాయి. గూగుల్ ఏఐ ల్యాబ్ ఏర్పాటుతో పరిశో ధన, ఆవిష్కరణలు, సమస్యల పరిష్కార నైపుణ్యాల్లో విద్యార్థులు నిలుస్తారని విజ్ఞాన్ విద్యాసంస్థల ఛైర్మన్ లావు రత్తయ్య విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ ఏఐ ల్యాబ్ ద్వారా కేవలం తమ యూనివర్సిటీ విద్యార్థులకే కాకుండా ఇతర ఇంజినీరింగ్ విద్యార్థులూ ఈ సదుపాయాన్ని ఉపయోగించుకోవచ్చని తెలిపారు. ఏఐ వల్ల ఉద్యోగాలు పోతాయనేది ఎంత నిజమో, దాన్ని నేర్చుకుని పనిచేస్తే సరికొత్త ఉద్యోగాలు వస్తాయనేది అంతే నిజం. ఫిన్‌టెక్, ఆరోగ్యరంగం, రోబోటిక్స్, ఇంజినీరింగ్, అనేక రంగాల్లో ఏఐ అపార అవకా శాలను సృష్టించనుందని నిపుణులు చెబుతు న్నారు. అందుకే ఏఐ నేర్చుకునే విద్యార్థులకు భవిష్యత్తులో అవకాశాలు పెరగనున్నాయి.' 'గూగుల్ ఏఐ ల్యాబ్ ఏర్పాటుతో పరిశోధన, ఆవిష్కరణలు, సమస్యల పరిష్కార నైపుణ్యాల్లో విద్యార్థులు ముందువరుసలో నిలుస్తారు. తమ మెదడుకు మరింత మెరుగుపరుచుకుని అత్యున్నత ఆవిష్కరణల దిశగా అడుగులు వేసేందుకు ఈ ఏఐ ల్యాబ్ ఎంతగానో దోహదపడుతోందివిద్యార్థులకే కాకుండా ఇతర ఇంజినీరింగ్ . అదే విధంగా ఏఐ ద్వారా పలు ఉద్యోగ అవకాశాలను సైతం తమ తమ నైపుణ్యాలతో సునాయాసంగా అందిపుచ్చుకునే వెసులుబాటు కలుగుతుంది. విద్యార్థులంతా

## పవన్ కల్యాణ్ ఆదేశాలతో పులిని సురక్షితంగా బంధించేందుకు కొనసాగుతున్న ఆపరేషన్



**పోలవరం జిల్లా, జూన్7 :** పోలవరం జిల్లా నేలకోట, పుడిపల్లి ప్రాంతంలో సంచరిస్తున్న పులి కదలికలను పర్యవేక్షించేందుకు ప్రత్యేక హనుమాన్ బృందాలు రాత్రంతా అప్రమత్తంగా పనిచేశాయని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ (కార్యాలయ అధికారులు పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ పెట్టారు. డ్రోన్ నిఘా, క్షేత్రస్థాయి సిబ్బంది, వన్యప్రాణి నిపుణులు, పశువైద్య నిపుణుల సమన్వయంతో పులి కదలికలను సమీప గ్రామాలకు దూరంగా ఉంచడంలో అధికారులు విజయవంతమయ్యారని తెలిపారు. ప్రస్తుతం పులిని నేలకోట--పుడిపల్లి ప్రాంతంలోని కొండల పరిధిలోనే పరిమితం చేసినట్లు వెల్లడించారు. ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు పులిని సురక్షితంగా బంధించడం, అదే సమయంలో ప్రజల ప్రాణ, ఆస్తి భద్రతను కాపాడటం ప్రధాన లక్ష్యంగా చర్యలు కొనసాగుతున్నాయని డిప్యూటీ సీఎం కార్యాలయ అధికారులు పేర్కొన్నారు. అటవీ శాఖ, ప్రత్యేక బృందాలు నిరంతరం పరిస్థితిని పర్యవేక్షిస్తున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో స్థానిక గ్రామాల ప్రజలు భయాందోళనలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని అధి, కారులు సూచించారు. ముఖ్యంగా అటవీ శాఖ జారీ చేసే సూచనలు, హెచ్చరికలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. అవసరం లేకుండా అడవి ప్రాంతాలకు వెళ్లకూడదని, పులి కనిపిస్తే సమాచారం అందించాలని డిప్యూ టీ సీఎం కార్యాలయ అధికారులు విజ్ఞప్తి చేశారు.

## విజయ్‌కు రాజ్యసభ సీటు రావడం సంతోషంగా ఉంది



**విశాఖపట్నం, జూన్07:** ఉత్తరాంధ్ర నుంచి అతి చిన్న వయస్సులో చింతకాయల విజయ్ రాజ్యసభకు వెళ్లడం చాలా ఆనందంగా ఉందని విశాఖపట్నం మాజీ మేయర్ పీలా శ్రీనివాస రావు తెలిపారు. ఆదివారం పెందుర్తిలో టీడీపీ నేతలతో కలిసి పీలా శ్రీనివాసరావు విలేకర్లతో మాట్లాడుతూ.. టీడీపీలో కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తుందని చెప్పడానికి చింతకాయల విజయ్ ఒక మంచి ఉదాహరణ అని చెప్పారు. ఉమ్మడి విశాఖ పట్నం జిల్లా నుంచి చింతకాయల విజయ్‌ను రాజ్యసభకు ఎంపిక చేసినందుకు సీఎం చంద్రబాబునాయుడుతోపాటు నారా లోకేష్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఐటీడీపీ బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించిన విజయ్‌కు రాజ్యసభ సీటు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి త్వరలో నాలుగు రాజ్యసభ స్థానాలు ఖాళీ కానున్నాయి. ఆయా స్థానాలను కూటమి ప్రభుత్వంలోని పార్టీలు చేజిక్కించుకోనుంది. దీంతో మూడు స్థానాలు టీడీపీ, ఒక స్థానం జనసేన పార్టీ ఖాతాలో పడనున్నాయి. అందుకు అభ్యర్థులను టీడీపీ, జనసేన పార్టీలు ఇప్పటికే ఎంపిక చేశాయి. టీడీపీ నుంచి చింతకాయల విజయ్, భాష్యం రామకృష్ణ, సానా సతీశ్‌లను ఎంపిక చేశారు. జనసేన నుంచి లింగమనేని రమేశ్‌ను ఎంపిక చేశారు. ఏపీ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కుమారుడు చింతకాయల విజయ్. ఆయన ఐటీడీపీ వ్యవహారాలు చూస్తున్న సంగతి తెలిసిందే.

## ఏపీని గ్లోబల్ హబ్‌గా మార్చేందుకు లోకేశ్ సరికొత్త రోడ్‌మ్యాప్

**అమరావతి,:** ఆంధ్రప్రదేశ్ ముఖచిత్రాన్ని మార్చే సరికొత్త సాంకేతికత, భారీ పెట్టుబడుల అన్వేషణే లక్ష్యంగా మంత్రి లోకేశ్ రష్యా పర్యటన కొనసాగుతోంది. మాస్కో వేదికగా గ్లోబల్ టెక్ దిగ్గజాలు, ఫార్మా పారిశ్రామి కవేత్తలతో పాటు ప్రవాస భారతీయులతో జరిపిన ఉన్నతస్థాయి భేటీలు రాష్ట్ర యువతకు ఉపాధి ద్వారాలు తెరిచేలా అడుగులు వేశాయి. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబుల 'నమో' డబుల్ ఇంజిన్ స్పీడ్‌తో రాష్ట్రాన్ని గ్లోబల్ డెస్టినేషన్‌గా మార్చేం దుకు లోకేశ్ సరికొత్త రోడ్‌మ్యాప్ సిద్ధం చేశారు. రాజధాని అమరావతితో పాటు సాగ రతీర నగరం విశాఖలో స్మార్ట్ ట్రాఫిక్ మేనేజ్ మెంట్ సిస్టమ్స్ ఏర్పాటుపై మంత్రి లోకేశ్ ప్రత్యేక దృష్టి సారించారు. మాస్కోలోని 'స్బేర్ సిటీ'లో ప్రముఖ రష్యన్ టెక్ దిగ్గజం'యాండెక్స్' ఉన్నతస్థాయి ప్రతినిధి బృందంతో ఆయన సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్రంలో క్విక్-కామర్స్, డెలివరీ రంగాల్లో లాస్ట్-మైల్ రవాణా ఖర్చులు తగ్గించేందుకు యాండెక్స్ అధునాతన అటానమస్ వెహికల్ స్టాక్ ప్రిడిక్టివ్ రూటింగ్ సాఫ్ట్‌వేర్ ఉపయోగించుకునేలా అధ్యయనం చేయాలని లోకేశ్ సూచించారు. ప్రధాన ఎగుమతి హబ్‌గా విశాఖ: దేశంలో వేగంగా విస్తరిస్తున్న ఏఐ,




హై-పెర్ఫార్మెన్స్ క్లౌడ్ ఫ్రేమ్‌వర్క్‌ల లైసెన్సింగ్ అంశాలపై యాండెక్స్ డిప్యూటీ సీఈవోలతో కీలక అవగాహన కుదిరింది. రష్యా, కామన్వెల్త్ దేశాల మార్కెట్లకు విశాఖను ప్రధాన ఎగుమతి హబ్‌గా మార్చడమే ఏపీ ప్రభుత్వ సంకల్పమని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. ఇందులో భాగంగా రష్యాలో బలమైన ఎక్స్‌పోర్ట్ నెట్‌వర్క్ ఉన్న ఆర్?ఎంఎం ఫార్మా డైరెక్టర్ ముఖేష్ కుమార్‌తో ఆయన సమావేశమయ్యారు. స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు: విశాఖలో 200 కోట్ల వ్యయంతో నిర్మాణంలో ఉన్న ఫార్మా యూనిట్ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని లోకేశ్ కోరారు. ఈ యూనిట్ ద్వారా ఇంజెక్టబుల్స్, టాబ్లెట్లు, క్యాప్సూల్స్ తయారవుతాయని ఆర్?ఎంఎం ఫార్మా తెలిపింది. 2027 మార్చి నాటికి పూర్తిస్థాయి వాణిజ్య ఉత్పత్తి ప్రారంభమై 300 మంది స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని వెల్లడించింది. భారత్-రష్యా స్నేహబంధం విడదీయరానిది: రష్యా పర్యటనలో భాగంగా మాస్కోలోని భారత రాయబార కార్యాలయంలో ఏర్పాటు చేసిన రష్యా-ఇండియన్ డయాస్పోరా సమావేశంలో మంత్రి లోకేశ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. దశాబ్దాల పరస్పర గౌరవం, వ్యూహాత్మక విశ్వాసంతో కూడిన భారత్-రష్యా స్నేహబంధం విడదీయరానిదని కొనియాడారు. రక్షణ, అంతరిక్షం, సైన్స్ అండ్ టెక్నాలజీ రంగాల్లో ఇరుదేశాల సహకారం అద్భుతమని గుర్తుచేశారు. సీఎం చంద్రబాబు విజనరీ పరిణామాల మధ్య ప్రధాని నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ నాయక త్వంలో ఈ దౌత్య సంబంధాలు నూతన శిఖరాలకు చేరాయన్నారు. ప్రపంచ వేదికపై ప్రధాని మోదీ దేశ కీర్తిప్రతిష్టలను మరింత పెంచారని లోకేశ్ తెలిపారు. సీఎం చంద్రబాబు విజనరీ లీడర్‌షిప్‌లో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అత్యంత ఆకర్షణీయమైన పెట్టుబడి గమ్యస్థానంగా అవతరించిందని మంత్రి లోకేశ్ డయాస్పోరా వేదికగా ప్రకటించారు. ప్రతి కుటుంబానికీ అందేలా ప్రణాళికలు: రెండేళ్లలో రెన్యూవబుల్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్, ఏఐ, డేటా సెంటర్స్, ఏరోస్పేస్ వంటి రంగాల్లో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. కేవలం పెట్టుబడులను ఆకర్షించడమే కాకుండా వాటిని స్థానిక యువతకు ఉపాధిగా మార్చడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. టెక్నాలజీ ఎకో సిస్టమ్ ద్వారా వచ్చే అభివృద్ధి ఫలాలు రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికీ అందేలా ప్రణాళికలు అమలు చేస్తున్నామని వివరించారు. స్వదేశానికి వేల కిలోమీటర్ల దూరంలో ఉన్నప్పటికీ మాతృభూమిపై ప్రేమను చాటుకుంటున్న ప్రవాసాంధ్రులు, భారతీయ నిపుణులు ఏపీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని లోకేశ్ పిలుపునిచ్చారు. ప్రవాస తెలుగువారంతా రాష్ట్రానికి బ్రాండ్ అంబాసిడర్లుగా మారి ఏపీని ప్రమోట్ చేయాలని కోరారు. కనీసం ఒక్క పరిశ్రమ లేదా పెట్టుబడిని రాష్ట్రానికి తీసుకువచ్చి యువతకు ఉద్యోగకల్పనలో భాగస్వామ్యం కావాలని కోరారు. ప్రధాని మోదీ, చంద్రబాబు కలయిక రాష్ట్ర శ్రేయస్సుకు దిక్సూచి అన్నారు.

## రాజ్యసభ అభ్యర్థులను ప్రకటించిన టీడీపీ యువనేతకు జాక్‌పాట్, ఆయనకు మరోసారి అవకాశం

**అమరావతి,:** తెలుగుదేశం పార్టీ రాజ్యసభ అభ్యర్థులను ఖరారు చేసింది. తమ పార్టీ రాజ్యసభ అభ్యరు ్థలుగా విద్యావేత్త భాష్యం రామకృష్ణ, కాకినాడకు చెందిన సానా సతీష్, యువ నాయకుడు చింత కాయల విజయ్‌ల పేర్లను టీడీపీ అధినేత, సీఎం నారా చంద్రబాబు నాయుడు శనివారం రాత్రి అధికారికంగా ప్రకటించారు. సామాజిక సమతూకాన్ని పాటిస్తూ.. పార్టీ పట్ల అంకి తభావం, యువ నాయకత్వానికి ప్రాధాన్యత ఇస్తూ వీరిని ఎంపిక చేసినట్లు టీడీపీ వర్గాలు వెల్లడించాయి. అభ్యర్థుల పేర్లు ఖరారు చేసిన వెంటనే చంద్రబాబు వారికి శనివారం రాత్రే పార్టీ బీ-ఫామ్‌లను అందజేశారు. రామకృష్ణ, సానా సతీష్‌ల అభ్యర్థిత్వాలను చంద్రబాబు శుక్రవారమే ఖరారు చేయగా.. మూడో స్థానంపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. చివరి నిమిషం వరకు చింతకాయల విజయ్‌తో పాటు పార్టీ సీనియర్ నేత వర్ల రామయ్య పేర్లు పరిశీలనకు వచ్చాయి. అయితే బీసి సామాజికవర్గానికి ప్రాతినిధ్యం కల్పించడంతో పాటు భవిష్యత్ నాయకత్వాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో అధిష్ఠానం విజయ్ వైపే మొగ్గు చూపింది. విజయ్ తండ్రి



అయ్యన్నపాత్రుడు ప్రస్తుతం శాసనసభాపతిగా సేవలందిస్తున్నారు. గతంలో టీడీపీ ప్రతిపక్షంలో ఉన్న కాలంలో విజయ్ పార్టీ ఐటీ వింగ్, సోషల్ మీడియా వేదికగా అందించిన సేవలు ఆయనకు కలిసివచ్చాయి. 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఆయన అనకాపల్లి లోక్‌సభ టికెట్ ఆశించినప్పటికీ పొత్తుల సమీకరణాల వల్ల త్యాగం చేయాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో తన కుమారుడికి అవకాశం ఇవ్వాలని అయ్యన్నపాత్రుడు గట్టిగా కోరడం ఆయన విజ్ఞప్తిని మేరకు చంద్రబాబు విజయ్‌కు విద్యాసంస్థల అధినేత రామకృష్ణ విద్యావేత్తగా మంచి గుర్తింపు పొందారు. టీడీపీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీకి ఆర్థికంగా, వ్యూహాత్మకంగా అండగా నిలిచారు. 2024 ఎన్నికల తర్వాత కూడా పార్టీ సంస్థాగత నిర్మాణం, శ్రేణులకు శిక్షణ కార్యక్రమాల్లో క్రియాశీలంగా వ్యవహరిస్తున్నారు. 2024 ఎన్నికల్లో గుంటూరు లోక్‌సభ స్థానాన్ని ఆశించారు. టికెట్ దక్కకపోయినా నిరాశ చెందకుండా పార్టీ బలోపేతానికి కృషి చేసినందుకు గాను ఆయనకు ఈ అవకాశం దక్కింది. అలాగే, కాకినాడకు చెందిన సానా సతీష్ గతంలో మోపిదేవి వెంకటరమణారావు రాజీనామాతో వచ్చిన ఉపఎన్నికలో ఏడాదిన్నర కాలం పాటు రాజ్యసభ సభ్యుడిగా పనిచేశారు. కాపు సామాజికవర్గ సమీకరణాలు, ఆయన సేవలను గుర్తించి చంద్రబాబు మరోసారి పూర్తికాలం పాటు సతీష్‌కు అవకాశం కల్పించారు. రాష్ట్రం నుండి ఖాళీ అయిన నాలుగు స్థానాల్లో టీడీపీ మూడు స్థానాలు తీసుకోగా, మిత్రపక్షమైన జనసేనకు ఒక స్థానాన్ని కేటాయించారు. జనసేన అభ్యర్థిగా ప్రముఖ పారిశ్రామికవేత్త లింగమనేని రమేష్ శనివారం నాడే తన నామినేషన్ దాఖలు చేశారు. తెదేపా అభ్యర్థులు ముగ్గురు సోమవారం నాడు నామినేషన్లు వేయనున్నారు. ప్రస్తుత శాసనసభలో కూటమికి ఉన్న తిరుగులేని సంఖ్యాబలం దృష్ట్యా.. ఈ నలుగురు అభ్యర్థుల ఎన్నిక కేవలం లాంఛనమే కానుంది. ఎలాంటి పోటీ లేకుండా ఏకగ్రీవంగా ఎన్నికయ్యే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

## లోకేశ్ ఎదుగుదల చూసి ఓర్వలేకే జగన్ కుట్ర రాజకీయాలు చేస్తున్నారు:



**పల్నాడు జిల్లా, జూన్7 :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. లోకేశ్ ఎదుగుదల చూసి ఓర్వలేకే జగన్ కుట్ర రాజకీయాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. (ఆదివారం) చిలకలూరిపేట మండలం పసుమర్రులో రూ.20 లక్షలతో నిర్మించిన పాఠశాల ప్రహారీలను ఎమ్మెల్యే ప్రత్తిపాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. లోకేశ్ పనితీరుతో ఏపీ విద్యాశాఖకు జాతీయస్థాయిలో గుర్తింపు వచ్చిందని ఎమ్మెల్యే ప్రత్తిపాటి తెలిపారు. మౌలిక వసతులు మొదలు.. మెరుగైన ఫలితాల వరకు ప్రతి దానిలో లోకేశ్ మార్క్ పనితీరు కనిపిస్తోందని చెప్పుకొచ్చారు. పది ఫలితాలతో పేద, మధ్యతరగతి విద్యార్థుల ప్రతిభ, తెలివితేటలను దేశానికి లోకేశ్ పరిచయం చేశారని ప్రశంసించారు. రాష్ట్ర విద్యారంగాన్ని, పారిశ్రామిక రంగాన్ని లోకేశ్ ప్రపంచం గర్వించే స్థాయిలో నిలిపారని కొనియాడారు. లోకేశ్‌ను రాజకీయంగా ఎదుర్కోలేకే డీఎస్సీలో అక్రమాలని జగన్ అండ్ కో దుష్ప్రచారం చేస్తున్నారని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఆగ్రహించారు.

## హెచ్చరిక.. రానున్న మూడుగంటల్లో ఏపీలోని పలు జిల్లాల్లో వర్షం?

**విశాఖపట్నం, జూన్7 :** ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో వచ్చే మూడు గంటల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని విశాఖపట్నం వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



కొన్ని ప్రాంతాల్లో ఈదురుగాలులు కూడా వీచే అవకాశం ఉండటంతో రైతులు, మత్స్యకారులు, ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. ముఖ్యంగా ఉరుములు, మెరుపులు సంభవించే సమయంలో చెట్ల కింద నిలబడకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. నైరుతి రుతుపవనాల ప్రభావంతో పలు జిల్లాల్లో వర్షపాతం నమోదవుతోందని అధికారులు పేర్కొన్నారు. రాబోయే మూడు గంటల్లో స్థానికంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్న ప్రాంతాల్లో పరిస్థితిని పర్యవేక్షిస్తున్నామని అధికారులు పేర్కొన్నారు. ఈ జిల్లాల్లో వర్షాలు.. విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, పశ్చిమ గోదావరి, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, ప్రకాశం, మార్కాపురం, నెల్లూరు, కర్నూలు, చిత్తూరు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు.

## జూన్ ౯ నుంచి ౩౦ వరకు ఆంధ్రా ప్రీమియర్ లీగ్ మ్యాచ్

**విజయవాడ, జూన్07:** జూన్ 9వ తేదీ నుంచి ఆంధ్రా ప్రీమియర్ లీగ్ (ఏ.పి.యల్) మ్యాచ్ ప్రారంభమవుతుందని ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు, విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని వెల్లడించారు. ఇవి జూన్ 30వ తేదీతో ముగుస్తాయని తెలిపారు. మొత్తం ఏడు టీంలు ఈ క్రికెట్ పండుగకు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. ఆదివారం విజయవాడలో ఎంపీ కేశినేని చిన్ని మాట్లాడుతూ.. ఈ సారి విశాఖ, కడప, మంగళగిరిలోని స్టేడియాల్లో ఫ్లడ్ లైట్ల వెలుతురులో ఈ మ్యాచ్‌లు జరుగుతాయని వివరించారు. జూన్ 30వ తేదీన మంగళగిరి వేదికగా జరిగే ఏ.పి.యల్ ఫైనల్ మ్యాచ్‌కు రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ ముఖ్య అతిథిగా హాజరవుతారని పేర్కొన్నారు. జూన్ 9 నుంచి 13వ తేదీ వరకు విశాఖపట్నం వేదికగా ఏ.పి.యల్ మ్యాచ్



జరుగుతాయన్నారు. కడపలోని జూన్ 17 నుంచి 21వ తేదీ వరకు జరుగుతాయని వివరించారు. జూన్ 24 నుంచి 30వ తేదీ వరకు మంగళగిరిలో ఫైనల్ మ్యాచ్ జరుగుతుందని చెప్పారు. ఈ మ్యాచ్‌లు తిలకించేందుకు పాఠశాల, కళాశాల విద్యార్థులను తీసుకెళ్లేందుకు ఏర్పాట్లు చేస్తామన్నారు. ఈ సారి విద్యాసంస్థలకు షెడ్యూల్ సమాచారం ముందే అందిస్తామని తెలిపారు. విశాఖపట్నంలో పది ప్రాంతాల్లో ఫ్లాష్ మాబ్‌ల ద్వారా ఈ మ్యాచ్‌ల గురించి ప్రజలకు తెలియచేస్తామని ఆయన వివరించారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు పాస్‌లు ఇస్తామని పేర్కొన్నారు. జియో స్టార్ స్పోర్ట్స్ చానెల్‌లో ఈ మ్యాచ్‌లు ప్రత్యక్ష ప్రసారం చేస్తారని వివరించారు. ఇండియా ఎ టీంలో గుంటూరుకు చెందిన రషీద్‌కు అవకాశం ఇచ్చిందని తెలిపారు. ఏ.పి.యల్ మ్యాచ్‌ల ద్వారా కూడా ప్రతిభ ఉన్న క్రీడాకారులు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని ఎంపీ కేశినేని చిన్ని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఏ.పి.యల్ టోర్నీలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన క్రీడాకారులు మాత్రమే పాల్గొంటారని స్పష్టం చేశారు. పోటీలకు ప్రాధాన్యత ఇచ్చి ప్రతిరోజూ వార్తలను ప్రజలకు అందించాలని మీడియాకు ఆయన సూచించారు. వర్ధమాన క్రీడాకారులను ప్రోత్సహించాలని కోరుతున్నామన్నారు. ఏ.పి.యల్ ప్రారంభించే సమయానికి తమ వద్ద బడ్జెట్ చాలా స్వల్పంగా ఉందని చెప్పారు. ఖరీదైన బోర్డు కాకపోయినా.. ఇతర మ్యాచ్‌ల తరహాలో వీటిని ఘనంగా నిర్వహిస్తామని చెప్పారు. 20-20 మ్యాచ్‌ల్లో క్రీడాకారులను ఆక్షన్ (వేలం) ద్వారా తీసుకున్నారని తెలిపారు. సోమవారం మధ్యాహ్నం విశాఖపట్నంలో బాడీ కౌన్సిల్ సమావేశం జరుగుతుందని వివరించారు. ఇతర వివరాలతోపాటు షెడ్యూల్ అన్నీ అక్కడే ప్రకటిస్తారన్నారు. మీడియాకు కూడా మ్యాచ్‌ల వివరాలు ఎప్పటికప్పుడు అందచేసేలా ఏర్పాట్లు చేస్తామని ఆంధ్రా క్రికెట్ అసోసియేషన అధ్యక్షుడు కేశినేని చిన్ని వివరించారు. గత ఏ.పి.యల్ ఫైనల్ మ్యాచ్ విశాఖ వేదికగా నిర్వహించామని.. దీనిని ఇరవై వేల మంది వీక్షించారని ఎంపీ కేశినేని చిన్ని గుర్తు చేశారు.

**printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..**